క్లుప్తంగా

26న సంగీత విద్వాంసుడు దక్షిణామూర్తికి గురు సత్కారం

విజయవాడ కల్చరల్: జీఎంఎస్ నాట్యవేద ఆధ్వర్యంలో 26 వ తేదీ దుర్గాపురంలోని ఘంటసాల వెంకటేశ్వరరావు ప్రభుత్వ సంగీత కళాశాలలో ప్రముఖ వయోలిన్ విద్వాంసుడు పాణ్యం దక్షిణామూర్తికి గురు సత్కార కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సంస్థ వ్యవస్థాపకులు జంగం చక్రవర్తి, జంగం విజయ్‌కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వివిధ రంగాలకు చెందిన గోళ్ళ నారాయణరావు, డాక్టర్ గుమ్మా సాంబశివరావు, డాక్టర్ వెన్నా వల్లభరావు పాల్గొంటారని పేర్కొన్నారు. నాట్యవేద విద్యార్థులచే అన్నమయ్య సంకీర్తనా ప్రవంతి కార్యక్రమం జరుగుతుందన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

పాయకాపురం(విజయవాడరూరల్): పాయకాపురం విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ మరమ్మతులు నిర్వహిస్తున్నందున శనివారం ఉదయం 8 నుంచి 10 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఈఈ బీవీ సుధాకర్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

మధురానగర్(విజయవాడసెంట్రల్): విద్యుత్ వైర్లు మరమ్మతుల దృష్ట్యా సూర్యారావుపేట సెక్షన్ చుట్టుగుంట సబ్‌స్టేషన్ విశాలాంధ్ర ఫీడర్ పరిధిలో శనివారం ఉదయం 8 నుంచి 10 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఈఈ బీవీ సుధాకర్ ఒక ప్రకటనలో తెలిపారు.

అయోధ్యనగర్ ఫీడర్ పరిధిలో.
విద్యుత్ వైర్లు మరమ్మతుల దృష్ట్యా మధురానగర్ సెక్షన్ ట్రెండ్‌సెట్ ఫీడర్ పరిధి, ముత్యాలంపాడు సెక్షన్ అయోధ్యనగర్ ఫీడర్ పరిధిలోశనివారం ఉదయం 8 నుంచి 10 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఈఈ బీవీ సుధాకర్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

అజిత్‌సింగ్‌నగర్‌లో..
సింగ్‌నగర్ విద్యుత్ సబ్‌స్టేషన్ వాంబేకాలనీ ఫీడర్ పరిధిలో శనివారం ఉదయం 8 నుంచి 10 గంటల వరకూ విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు బీవీ సుధాకర్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు.

రేపు సామూహిక కుంకుమార్చనలు

మధురానగర్(విజయవాడసెంట్రల్): మధురానగర్‌లోని స్వయంభూ శ్రీబాల సుబ్రహ్మణ్యేశ్వర స్వామివారి దేవాలయంలో ఆదివారం కార్తిక పౌర్ణమి పురస్కరించుకుని సామూహిక కుంకుమార్చనలు నిర్వహించనున్నట్లు ఆలయ ధర్మకర్త బోయిన వెంకటేశ్వరరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం ఉదయం 10 గంటలకు సామూహిక కుంకుమార్చనలు, పుష్పార్చనలు జరుగుతాయని చెప్పారు. భక్తులు ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఆయన కోరారు.

మౌలిక సదుపాయాలకు పెద్దపీట



మధురానగర్(విజయవాడసెంట్రల్): ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తున్నామని 30వ డివిజన్ కార్పొరేటర్ బీ హెచ్‌ఎస్‌వీ జానారెడ్డి అన్నారు. స్థానిక 30వ డివిజన్ బుడమేరు మధ్యకట్టలో సీసీ రోడ్డు పనులను శుక్రవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన సీసీ రోడ్డు పనులు నాణ్యతాప్రమాణాలకు అనుగుణంగా నిర్దేశించిన సమయంలో పూర్తి చేయాలని చెప్పారు. అనంతరం స్థానిక సమస్యలను అడిగి తెలుసుకుని సంబంధిత అధికారులతో మాట్లాడి తగు చర్యలు తీసుకోవాల్సిందిగా ఆయన సూచించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

డ్రంకెన్ డ్రైవ్‌లో 20 మందికి జరిమానా

సత్యనారాయణపురం(విజయవాడసెంట్రల్): మద్యం తాగి వాహనాలు నడిపిన 20 మందికి జరిమానా విధిస్తూ ఆరవ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ కోర్ట్ న్యాయమూర్తి జి. లెనిన్‌బాబు శుక్రవారం తీర్పు వెల్లడించారు. నగరంలో రోడ్డు ప్రమాదాలను నివారించడానికి ఎన్టీఆర్ జిల్లా పోలీసు కమిషనర్ టీకే రాణా ఆదేశాల మేరకు 5వ ట్రాఫిక్ పోలీసులు 20 మందిపై కేసు నమోదు చేసి న్యాయస్థానంలో హాజరుపరిచారు. వీరిలో ఏడుగురు వ్యక్తులకు ఒక్కొక్కరికి రూ.15 వేలు, మిగిలిన 13 మందికి ఒక్కొక్కరికి రూ. 10 వేల చొప్పున న్యాయమూర్తి జరిమానా విధించారు.

సీఎం జగన్ నాయకత్వంలో రాష్ట్రం సుభిక్షం



సంక్షేమాభివృద్ధి బోర్డు ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే విష్ణు, ఎమ్మెల్సీ రుహుల్లా, డిప్యూటీ మేయర్ శ్రీశైలజ



మహానేత వైఎస్సార్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే మల్లాది విష్ణు తదితరులు

ఎమ్మెల్యే మల్లాది విష్ణు

మధురానగర్(విజయవాడసెంట్రల్): జగనన్నతోనే సర్వతోముఖాభివృద్ధి జరుగుతుందని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ప్రజలందరూ సుభిక్షంగా ఉన్నారని రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షుడు, ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. ఒకటో డివిజన్ తుంగంరాములవారి వీధిలోని 4వ వార్డు సచివాలయ పరిధిలో శుక్రవారం జరిగిన 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజ, స్థానిక కార్పొరేటర్ ఉద్దంటి సునీతతో కలిసి ఆయన పాల్గొన్నారు. తొలుత మహానేత వైఎస్సార్ చిత్రపటానికి నివాళులర్పించి పార్టీ జెండాను ఎగురవేశారు. అనంతరం సచివాలయంలో సంక్షేమాభివృద్ధి బోర్డును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విష్ణు మాట్లాడుతూ రాష్ట్రంలో పారదర్శక పాలన ద్వారా పేదరికాన్ని పారద్రోలుతున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని పేర్కొన్నారు. టీడీపీ హయాంలో అవినీతి, మోసాలు మాత్రమే ఉండేవని జగనన్న ప్రభుత్వంలో సంక్షేమం, సాధికారత దిశగా పరిపాలన సాగుతోందన్నారు. 4వ వార్డు సచివాలయ పరిధిలో గత నాలుగున్నరేళ్లలో డీబీటీ ద్వారా రూ. 9.33 కోట్లు, నాన్ డీబీటీ ద్వారా రూ. 3.30 కోట్లు లబ్ధి చేకూర్చినట్లు వివరించారు. సీఎం జగన్ ఆలోచనలను, నవరత్నాల పథకాలను తట్టుకుని నిలబడే శక్తి రాష్ట్రంలో ఏ ఒక్క రాజకీయపార్టీకి లేదని ఈ సందర్భంగా ఆయన ఉద్ఘాటించారు. కార్యక్రమంలో 29వ డివిజన్ కార్పొరేటర్ కొంగితల లక్ష్మీపతి, కంభం కొండలరావు, నాయకులు కొండా మహేశ్వరరెడ్డి, ఉద్దంటి సురేష్, బండి వేణు, పిల్లి కృష్ణవేణి, తుంగం ఝాన్సీ, కొంగితల శివ, ఎర్రిబోయిన శ్రీనివాసరావు, మానికొండ సాంబశివరావు, సన్యాసి రాజు, సచివాలయ సిబ్బంది, కన్వీనర్లు, గృహ సారథులు పాల్గొన్నారు.

59వ డివిజన్‌లో...

అజిత్‌సింగ్‌నగర్(విజయవాడసెంట్రల్): 59వ డివిజన్ 235వ వార్డు సచివాలయ పరిధిలో జరిగిన 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమంలో ఎమ్మెల్యే మల్లాది విష్ణు శుక్రవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల అభ్యున్నతి కోసం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అహర్నిషలు శ్రమిస్తున్నారని తెలిపారు. టీడీపీ హయంలో జరిగిన పాలనను వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత మీ కుటుంబాలకు జరిగిన మేలును ప్రతి ఒక్కరూ పోల్చి చూసుకోవాలన్నారు. రాష్ట్రంలో రోడ్ల గురించి మాట్లాడే నైతిక అర్హత టీడీపీకి లేదని పేర్కొన్నారు. అసత్య ఆరోపణలు, అవాస్తవాలతో ప్రజలను మోసం చేయడమే



ఒకటో డివిజన్‌లో సంక్షేమాభివృద్ధి బోర్డు ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే మల్లాది విష్ణు

ధ్యేయంగా టీడీపీ, జనసేన, ఎల్లో మీడియా కుట్రలు పన్నుతున్నాయని, ప్రజలు వీరికి తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్సీ ఎండీ రుహుల్లా మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నిరుపేద వర్గాలకు అన్ని రంగాల్లో సముచిత స్థానం కల్పించిన గొప్ప సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని కొనియాడారు. 235వ వార్డు సచివాలయం పరిధిలో సుమారు రూ.20 కోట్ల మేర సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల ద్వారా ప్రజలకు మేలు జరిగిందని వివరించారు. వైఎస్సార్ సీపీ నాయకులు నందెపు సురేష్, ఎండీ హఫీజుల్లా, దేవిరెడ్డి రమేష్‌రెడ్డి, కొండా జయలక్ష్మీ, కోలా శాంతకుమారి, కృష్ణ, షేక్ అమిత్, రాజు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం

అజిత్‌సింగ్‌నగర్(విజయవాడసెంట్రల్): ప్రభుత్వం దృష్టికి వచ్చే సమస్య ఎటువంటిదైనా వంద శాతం పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగాలని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి స్పష్టంగా సూచించడం జరిగిందని, ఆ దిశగా అధికార యంత్రాంగం పనిచేస్తోందని రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షుడు, ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. 58వ డివిజన్ 239వ వార్డు సచివాలయ పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం శుక్రవారం జరిగింది. డిప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజతో కలిసి ఆయన ప్రభుత్వ పథకాల లబ్ధిదారులతో పాటు వివిధ వర్గాల ప్రజలతో మమేకమై ప్రజాభిప్రాయాలను స్వీకరించారు. ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని చెప్పారు. స్థానికులు లేవనెత్తిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. దేశంలో సామాజిక సాధికారతను నినాదంగా కాకుండా, ఒక విధానంగా మార్చేసిన గొప్ప సీఎం వైఎస్ జగన్ అని ఆయన పేర్కొన్నారు.

మైనార్టీల ప్రభుత్వమిది:
మైనార్టీల సంక్షేమం గురించి మాట్లాడే నైతిక అర్హత టీడీపీ, పచ్చ మీడియాకు ఏ మాత్రం లేదని మల్లాది విష్ణు విమర్శించారు. మైనార్టీల అభ్యున్నతికై ఆనాడు మహానేత వైఎస్సార్ అమలు చేసిన 4 శాతం రిజర్వేషన్‌తో ఈ రోజున రాష్ట్రంలో ముస్లింలు విద్య, వైద్య రంగాల్లో రాణించి డాక్టర్లు, ఇంజనీర్లు అయ్యారని చెప్పారు. మరలా జగనన్న సీఎంగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత మైనార్టీ యువతకు పెద్దఎత్తున అవకాశాలు కల్పిస్తున్నట్లు వివరించారు. ప్రత్యేక నిధులు కేటాయించి ఉర్దూ పాఠశాలలను అభివృద్ధి చేస్తున్నారని గుర్తుచేశారు. టీడీపీ



గడప గడపకు మన ప్రభుత్వంలో పాల్గొన్న ఎమ్మెల్యే మల్లాది విష్ణు, డిప్యూటీ మేయర్ శ్రీశైలజ

పాలనలో మైనార్టీ సంక్షేమం కోసం కేవలం రూ. 2,665 కోట్లు మాత్రమే ఖర్చు చేస్తే జగనన్న ప్రభుత్వం వచ్చాక డీబీటీ, నాన్ డీబీటీ ద్వారా మైనార్టీలకు అక్షరాలా రూ. 23,176 కోట్ల మేర లబ్ధి చేకూర్చినట్లు పేర్కొన్నారు. ఇమామ్‌లు, మౌజమ్‌లకు ఇచ్చే గౌరవ భృతిని గత ప్రభుత్వం పక్కనపెడితే తమ ప్రభుత్వం ఆ బకాయిలు చెల్లించడమే కాక గౌరవ భృతిని పెంచి అందిస్తోందని వెల్లడించారు. సీఎం జగన్ ప్రత్యేక చొరవతో ఏపీ నుంచి తొలిసారిగా హజ్ యాత్ర ప్రారంభమైందని చెప్పుకొచ్చారు. అలాగే వైఎస్సార్ షాదీతోఫా ద్వారా మైనార్టీ కుటుంబాల్లో వివాహానికి ప్రభుత్వం నుంచి లక్ష రూపాయల ఆర్థిక సాయం అందుతున్నట్లు తెలిపారు. అటువంటి ప్రభుత్వానికి మైనార్టీలంతా అండగా నిలవాలని ప్రతిపక్షాలు, పచ్చ మీడియా విష ప్రచారాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు అవుతు శ్రీనివాసరెడ్డి, అఫ్రోజ్, అంజిరెడ్డి, నాగిరెడ్డి, వలి, వసంత్, శర్మ, కృష్ణమోహన్, వరలక్ష్మి, శోభన్, మహేశ్వరి, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన

పాయకాపురం(విజయవాడరూరల్): నగర పోలీస్ కమిషనర్ టీకే రాణా ఆదేశాల మేరకు సైబర్ క్రైమ్, సోషల్ మీడియా ద్వారా జరుగుతున్న నేరాలపై పోలీసు అధికారులు చేరువ వాహనం ద్వారా ప్రజలకు శుక్రవారం అవగాహన కల్పించారు. నున్న పోలీస్ స్టేషన్ పరిధి వాంబేకాలనీ హెచ్ బ్లాక్ వద్ద కళాశాలల్లో చదివే యువతకు, ప్రజలకు నేరాల గురించి అవగాహన కల్పించారు.
చిన్నపిల్లలకు గుడ్‌టచ్ బ్యాడ్‌టచ్ అంటే ఏమిటి, తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి చిన్న చిన్న వీడియోల రూపంలో ఎల్ఈడీ, స్క్రీన్‌పై ప్రదర్శించారు. నేరాలు జరిగిన తర్వాత దర్యాప్తు చేసేకంటే, అవి జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా అడ్డుకట్ట వేయాలనే ప్రధాన ఉద్దేశ్యంతో ఈ ప్రదర్శనలు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో దిశా పోలీస్‌స్టేషన్ అధికారులు, సిబ్బంది స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



చేరువ వాహనంపై ప్రదర్శనను తిలకిస్తున్న స్థానికులు

ఆది దంపతుల ఆర్జిత సేవలకు డిమాండ్



ఆది దంపతులకు శాంతి కల్యాణం జరిపిస్తున్న అర్చకులు



చండీ హోమంలో పాల్గొన్న ఉభయదాతలు



సహస్ర లింగార్చన అనంతరం విశేష అలంకరణ

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): కార్తిక మాసం, శుక్రవారం నేపథ్యంలో ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్లకు నిర్వహించిన పలు ఆర్జిత సేవల్లో ఉభయదాతలు విశేషంగా పాల్గొన్నారు. తెల్లవారుజామున ప్రథమంగా జరిగే వస్త్రాలంకరణ సేవ, ఖడ్గమాలార్చనతో పాటు ఉదయం అమ్మవారి ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన లక్ష కుంకుమార్చన, శ్రీచక్రనవార్చన, చండీ హోమం, శాంతి కల్యాణంలో ఉభయదాతలు పాల్గొన్నారు. సహస్ర లింగార్చన, మల్లేశ్వర స్వామి వారికి త్రికాల అర్చనలు, పంచామృత అభిషేకాలు పెద్ద ఎత్తున నిర్వహించగా, భక్తులు తమ నామ గోత్రాలతో పూజలు జరిపించుకున్నారు. అమ్మవారి పంచహారతుల సేవ , ఆది దంపతుల ఊంజల్ సేవ, దీపారాధన సేవలో భక్తులు పాల్గొన్నారు.

కిటకిటలాడిన క్యూలైన్లు....
అమ్మవారిని దర్శించుకునేందుకు నవ దంపతులతో పాటు ఉభయదాతలు, భక్తులు ఇంద్రకీలాద్రికి తరలిరావడంతో క్యూలైన్లు కిటకిటలాడాయి. ఉదయం నుంచి మధ్యాహ్నం రెండున్నర గంటల వరకు భక్తుల తాకిడి కనిపించింది. మధ్యాహ్నం అమ్మవారికి మహా నివేదన సమర్పించేందుకు 11-40 గంటల నుంచి 12-15 గంటల వరకు అన్ని దర్శనాలు నిలిపివేశారు. దీంతో భక్తుల రద్దీ మరింత పెరిగింది. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా ఆలయ ఈవో కెఎస్.రామారావు క్యూలైన్లను పర్యవేక్షించారు. శుక్రవారం ఉదయం రూ. 500 టికెట్ క్యూలైన్‌లో తనిఖీలు నిర్వహించారు. అమ్మవారి అంతరాలయం దర్శనం చేసుకునే ప్రతి ఒక్కరూ తప్పని సరిగా టికెట్లు కొనుగోలు చేసేలా చూడాలని ఏఈవో చంద్రశేఖర్‌తో పాటు దేవస్థాన ఇన్‌స్పెక్టర్, క్యూలైన్ సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.



క్యూలైన్లను పర్యవేక్షిస్తున్న ఈవో రామారావు

విద్యార్థులకు బహుమతులు



పాయకాపురం(విజయవాడరూరల్): టాటా కంపెనీ బిల్డింగ్ నేషన్ పేరుతో విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన వారికి నార్త్ ఎంఈఓ బి.వెంకటేశ్వర్లు, జిల్లా సైన్స్ అధికారి డాక్టర్ మైనం హుస్సేన్ శుక్రవారం బహుమతులు అందజేశారు. పుచ్చలపల్లి సుందరయ్య మున్సిపల్ హైస్కూల్‌లో టాటా కంపెనీ బిల్డింగ్ నేషన్ పేరుతో విద్యార్థులకు వేస్టేజిని తగ్గించడం , వేస్ట్‌ను తిరిగి వినియోగించడం అనే అంశంపై వ్యాసరచన పోటీలను సీనియర్స్, జూనియర్స్ విభాగాల్లో నిర్వహించడం జరిగింది. సీనియర్స్ విభాగం నుంచి ముగ్గురు, జూనియర్స్ విభాగం నుంచి ముగ్గురు విద్యార్థులకు గోల్డ్, సిల్వర్, బ్రాంజి మెడల్స్‌తో పాటు సర్టిఫికెట్స్‌ను అందజేశారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఈక్విటీ మార్కెట్‌పై అవగాహన పెంచుకోవాలి

వన్‌టౌన్(విజయవాడపశ్చిమ): విద్యార్థులు ఈక్విటీ మార్కెట్‌పై అవగాహన పెంచుకోవాలని ఎంసీఎక్స్ సంస్థ ఏపీ, తెలంగాణ బిజినెస్ హెడ్ ఎం. సాంబశివరావు అన్నారు. పొట్టి శ్రీరాములు చలవాది మల్లికార్జునరావు కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ ఎంబీఏ విభాగం ఆధ్వర్యంలో ఫైనాన్షియల్ మార్కెట్స్ ప్రాధాన్యంపై సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సాంబశివరావు మాట్లాడుతూ విద్యార్థులు ఫైనాన్షియల్ మార్కెట్‌ను, దాని ట్రేడింగ్ విధానాన్ని తెలుసుకోవాలని సూచించారు. ఆ రంగంలో ఉన్న ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలన్నారు.
ట్రేడింగ్ ద్వారా స్వయం ఉపాధిని పొందవచ్చని పేర్కొన్నారు. ఈక్విటీలు, వివిధ అంతర్జాతీయ కరెన్సీలు, డెరివేటివ్‌లతో ఆర్థిక సాధానాలను వర్తకం చేయటానికి మార్గాలు, తదితర అంశాలను వివరించారు. కళాశాల ఎంబీఏ విభాగాధిపతి డాక్టర్ వి.విజయదుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కార్తిక మాసం శాస్త్రీయ అంశాల సమాహారం



కార్తిక విజ్ఞానం అంశంగా మాట్లాడుతున్న డాక్టర్ కప్పగంతు రామకృష్ణ

విజయవాడ కల్చరల్: కార్తిక మాసం శాస్త్రీయమైన అంశాల సమాహారమని తెలుగు సంస్కృత అకాడమీ సభ్యుడు డాక్టర్ కప్పగంతు రామకృష్ణ అన్నారు. రోటరీ క్లబ్ ఆఫ్ విజయవాడ ఆధ్వర్యంలో గుణదలలోని రోటరీ కార్యాలయంలో శుక్రవారం కార్తిక విజ్ఞాన అంశంగా ప్రసంగం నిర్వహించారు. డాక్టర్ రామకృష్ణ మాట్లాడుతూ భారతీయ ఆధ్యాత్మిక రంగంలో కార్తిక మాసానికి విశిష్టమైన స్థానం ఉందన్నారు. భక్తి భావంతోపాటు శాస్త్రీయత నిండి ఉంటుందని తెలిపారు. ప్రకృతికి అనుగుణంగా మానవుడు తన జీవన విధానాన్ని మార్చుకోవాలని సూచన చేసే వ్యవస్థ మన భారతీయులదన్నారు. అందులో భాగమే చేసేటువంటి స్నానాలుగా అభివర్ణించారు. దీపారాధన, దానాలు ఈకోవకే చెందుతాయన్నారు. నగర రోటరీ క్లబ్ జిల్లా గవర్నర్ సుబ్బారావు రావూరి, కార్యదర్శి ఆర్ఎస్‌వీవీ రామారావు, నగర గవర్నర్ డాక్టర్ రవికుమార్ కంచర్ల పాల్గొన్నారు. నిర్వాహకులు డాక్టర్ కప్పగంతు రామకృష్ణను సత్కరించారు.

29న ఎస్ఆర్ఆర్‌లో అంతర్జాతీయ వెబినార్



పోస్టర్ ఆవిష్కరిస్తున్న డాక్టర్ కృష్ణ, ప్రిన్సిపాల్ భాగ్యలక్ష్మి

మధురానగర్(విజయవాడసెంట్రల్): విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించేందుకు వెబినార్‌లు దోహదపడతాయని కళాశాల రీజనల్ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ కృష్ణ అన్నారు. మాచవరం ఎస్ఆర్ఆర్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ నెల 29వ తేదీన నిర్వహించనున్న అంతర్జాతీయ వెబినార్ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం శుక్రవారం జరిగింది. డాక్టర్ కృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొని కళాశాల ప్రిన్సిపాల్ కె భాగ్యలక్ష్మితో కలిసి పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ఈ నెల 29న కళాశాలలో ఎక్స్‌ప్లోరింగ్ రీసెర్చ్ ట్రెండ్స్ ఇన్ కెమిస్ట్రీ అండ్ బయో కెమిస్ట్రీ అంశంపై అంతర్జాతీయ వెబినార్ నిర్వహించనున్నట్లు తెలిపారు.

ఫార్చ్యూన్ మురళీపార్క్‌లో ఫుడ్ ఫెస్టివల్ ప్రారంభం



ఫుడ్ ఫెస్టివల్‌లో ఆంధ్ర వంటకాల వద్ద చెఫ్

లబ్బీపేట(విజయవాడతూర్పు): నెల్లూరు చేపల పులుసు, రాయలసీమ నాటుకోడి కూర, రాగి సంకటి, రొయ్యలకూర, బొంగు చికెన్, గోంగూర మటన్, పీతల ఇగురు వంటి వంటకాలతో మహాత్మా గాంధీరోడ్డులోని హోటల్ ఫార్చ్యూన్ మురళీపార్క్‌లో ఆంధ్రా ఫుడ్ ఫెస్టివల్ శుక్రవారం ప్రారంభమైంది. డిసెంబరు 3 వరకూ కొనసాగే ఈ ఫుడ్ ఫెస్టివల్ ప్రతిరోజూ బఫెట్ డిన్నర్ , ఆదివారం బఫెట్ లంచ్ అండ్ డిన్నర్ ఉంటుంది. ఒక్కరికి రూ.వెయ్యితో పాటు (జీఎస్టీ అదనం) ఉంటుంది. ఈ ఫెస్టివల్‌లో నోరూరించే కాకినాడ కాజ, సున్ని ఉండలు, అరిసెలు, పూతరేకులు, నేతి బొబ్బట్లు, చక్రపొంగలి వంటి వాటితో పాటు, అనేక రకాల వెజ్ కూరలు శాకాహార ప్రియుల కోసం కొలువుతీరాయి. ఇలా వెజ్ అండ్ నాన్ వెజ్ వంటకాలతో ఫెస్టివల్ ఏర్పాటు చేసినట్లు మేనేజర్ పవన్ తెలిపారు.

డయల్ యువర్ పోలీస్ కమిషనర్‌కు 12 ఫిర్యాదులు



సీపీ టీకే రాణా

సత్యనారాయణపురం(విజయవాడసెంట్రల్): ప్రజా సమస్యల సత్వర పరిష్కార వేదికగా పోలీస్ కమిషనరేట్‌లో శుక్రవారం నిర్వహించిన డయల్ యువర్ పోలీస్ కమిషనర్ కార్యక్రమంలో బాధితులు నేరుగా తమ సమస్యలను సీపీకి తెలియజేశారు. ఇందుకోసం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో కేటాయించిన 0866-2490613 నంబర్‌కు 12 మంది బాధితులు ఫోన్ చేసి తమ సమస్యలను తెలిపారు. వీటిలో ట్రాఫిక్ సమస్యలు, అసాంఘిక శక్తులు, కుటుంబ కలహాలు, ఆర్థిక నేరాలు, స్థలం తగాదాల గురించి ఉన్నాయి. సంబంధిత పోలీస్ స్టేషన్ యస్‌హెచ్ఓలు, ట్రాఫిక్ అధికారులతో మాట్లాడి ఆయా సమస్యలను చట్టపరిధిలో పరిష్కరించే దిశగా సీపీ ఆదేశాలు జారీ చేశారు.

హెల్మెట్ వినియోగంపై అవగాహన



ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ వాడకంపై అవగాహన కల్పిస్తున్న ట్రాఫిక్ సీఐ డి.వి రమణ

సత్యనారాయణపురం(విజయవాడసెంట్రల్): ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించకపోవడంతోనే ప్రాణాలు కోల్పోతున్న ఘటనలు ఎక్కువగా జరుగుతున్నాయని, హెల్మెట్ ధరించి వాహనాలు నడపడం వలన వారి ప్రాణాలకు రక్షణ ఉంటుందని త్రీ టౌన్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సీఐ డివి రమణ వాహనదారులకు అవగాహన కల్పించారు. శుక్రవారం పోలీస్ స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాలలో హెల్మెట్ వాడకంపై ప్రత్యేక డ్రైవ్ చేపట్టారు. ఈ సందర్భంగా హెల్మెట్ లేని పలువురు చోదకులపై కేసులు నమోదు చేసి హెల్మెట్ ఉపయోగంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ డివి. రమణ మాట్లాడుతూ వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత, మోటారు వాహనాల నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. చిన్నపాటి నిర్లక్ష్యంతో హెల్మెట్ వాడకపోవడంతో అనుకోని సందర్భాల్లో ప్రాణాలు కోల్పోయి కుటుంబాలు రోడ్డున పడే ప్రమాదం ఉందన్నారు. అదే విధంగా భగత్‌సింగ్ రోడ్డులో పర్యటించి రోడ్డును ఆక్రమించుకుని తోపుడు బండ్లు, చిరు వ్యాపారుతో మాట్లాడి ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా తమ వ్యాపారాలను చేసుకోవాలని తెలిపారు. ట్రాఫిక్ ఎస్ఐలు నాగదుర్గా, శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.

భారత రాజ్యాంగం అత్యున్నతమైనది

పటమట(విజయవాడతూర్పు): భారత రాజ్యాంగం అత్యుత్తమమైనదని మద్రాస్ యూనివర్సిటీ పొలిటికల్ సైన్స్ రిటైర్డ్ విభాగాధిపతి ప్రొఫెసర్ కోటేశ్వరప్రసాద్ అన్నారు. నగరంలోని స్టెల్లా కళాశాల పొలిటికల్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం జాతీయ రాజ్యాంగం రూపకల్పన దినోత్సవం జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ యువతకు ప్రజాస్వామ్య వ్యవస్థ, రాజ్యాంగం పట్ల అవగాహన కలి ఉండటం చాలా అవసరమని తెలిపారు. రాజ్యాంగం భారత పౌరులకు పాలించే అధికారం కల్పించిందని పేర్కొన్నారు. ప్రతి ఒక్క పౌరునికి భావ ప్రకటన, ఆలోచన, విశ్వాసం, మతం, ఆరాధన, స్వేచ్ఛను రాజ్యాంగం కల్పించిందన్నారు. అనంతరం ఆయన్ను కళాశాల యాజమాన్యం సత్కరించింది. ప్రిన్సిపాల్ రేఖ, కళాశాల సుపీరియర్ సహాయ మేరీ, డిగ్రీ వైస్ ప్రిన్సిపల్ ఉషా కుమారి, ఇంటర్ వైస్ ప్రిన్సిపల్ రామకృష్ణ పాల్గొన్నారు.

SBI భారతీయ స్టేట్ బ్యాంక్
రిటైల్ అస్సెట్స్ సెంట్రల్ ప్రొసెసింగ్ సెంటర్-II, డోర్ నెం.59-13-4, ఘంటసాల వారివీధి, గాయత్రి నగర్, విజయవాడ-520 008, యన్‌టిఆర్ జిల్లా.

స్థిరాస్తి ఈ-వేలం అమ్మకం బహిరంగ ప్రకటన తేది.28-12-2023

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం-2002 (2002 చట్టంలోని 54) మరియు దానిక్రింద చేయబడిన రూల్స్ మేరకు అధీకృత అధికారిచే చూపట్టబడిన దిగువ తెలిపిన వివరముల ప్రకారం సెక్షన్ 13(4) నిబంధనల ప్రకారం ఆస్తి యొక్క స్వాధీనతకు కొనసాగింపుగా దిగువ షెడ్యూల్‌లో తెలిపిన ఆస్తిని దిగువ నిర్దేశించబడిన 13(2) సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 నియమ నిబంధనలకు లోబడి "ఎక్కడ ఎలా ఉన్నది, అక్కడ అది అలానే" ప్రాతి పదికన దిగువ తెలిపిన వివరముల ప్రకారం ఇ-వేలం వెబ్ సైట్ https://www.mstcecommerce.com ద్వారా విక్రయించబడును.

ఋణగ్రహీత(ల) పేరు: శ్రీ కంచెర్ల రాంబాబు, తండ్రి: కె.కోటయ్య, శ్రీనివాస నగర్ బ్యాంక్ కాలని, విజయవాడ-520008.
హౌసింగ్ లోన్ నెంబర్లు:38409815635, 38413346359, ఇన్‌స్టా టాప్ అప్ అకౌంట్ నెం:40238174435
బకాయి మొత్తం: ది.16-06-2023 నాటికి రూ.28,70,802/- మరియు తదుపరి చెల్లించవలసిన కాంట్రాక్చువల్ రేటు ప్రకారం వడ్డీ + ఇతర ఖర్చులు మరియు బ్యాంకు ఛార్జీలతో సహా.
స్థిరాస్తి యజమాని పేరు: శ్రీ కంచెర్ల రాంబాబు, తండ్రి: కె.కోటయ్య
స్థిరాస్తి వివరము: యన్‌టిఆర్ జిల్లా, విజయవాడ, పాయకాపురం, ఆర్‌యస్ నెం.45/1ఎ, 44/5, 46/1ఎ1, 44/4, యల్‌పి నెం.69/82, సమీప డోర్ నెం.77-149-20, వెంకటాద్రి నిలయం, మొదటి అంతస్తు, ఫ్లాట్ నెం.202, ప్లింత్ ఏరియా 742 చ॥అడుగులు, కామన్ ఏరియా 165 చ॥అడుగులు, కారు పార్కింగ్ ఏరియా 90 చ॥అడుగులతోపాటు మొత్తం విస్తీర్ణం 476.66 చ॥గు॥లలోని అవిభాజ్యపు మరియు అనిర్దిష్టపు భాగము 31 చ॥గు॥లు శ్రీ కంచెర్ల రాంబాబు, తండ్రి: కె. కోటయ్య గారికి చెందిన రిజిస్టర్డ్ సేల్‌డీడ్ నెం.4954/2019, తేది:26-04-2019, విజయవాడ జెయస్‌ఆర్‌ఒ, యన్‌టిఆర్ జిల్లా. భవనము హద్దులు: తూర్పు: 33 అడుగుల వెడల్పుగల రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం.64, పడమర: ప్లాట్ నెం.52, ఉత్తరం: 33 అడుగుల వెడల్పుగల రోడ్డు.
ఫ్లాట్ హద్దులు: తూర్పు: కామన్ కారిడార్, దక్షిణం: ఓపెన్ టు స్కై, పడమర: ఓపెన్ టు స్కై, ఉత్తరం: ఫ్లాట్ నెం.203.

రిజర్వు ధర: రూ.27,50,000/- ధరావత్తు: రూ. 2,75,000/- బిడ్ పెంపుదల: రూ.10,000/-
ఇ-వేలం తేదీ & సమయం: 28-12-2023 మ॥ గం॥1.00 నుండి మ॥ గం॥2.00 గం॥ల వరకు

సొమ్మును సమర్పించుటకు A/c No:37608376732, IFSC Code: SBIN0021017, Name of the Bank, SBI, RACPC-2, Gayatri Nagar, Vijayawada, NTR District వెబ్‌పోర్టల్ https://www.mstcecommerce.com (యూజర్ ఐడి & పాస్‌వర్డ్ ఉచితంగా https://www.mstcecommerce.com లో రిజిస్టర్ చేసుకొన్న పేరు మీద లభించును) ద్వారా పాస్‌వర్డ్ & లాగిన్ ఐడి కలిగివుండవలెను.
తమ బిడ్లు దాఖలు చేయుటకు మరియు ఇ-వేలములో పాల్గొనుటకు ముందుగా మెస్సర్స్ యంయస్‌టిసి లిమిటెడ్, టోల్ ఫ్రీ నెం: 033-22901004 వారి వెబ్ పోర్టల్ https://www.mstcecommerce.com/auctionhome/ibapi మరియు పై లభించు ఇ-వేలపు నియమ నిబంధనల పూర్తి వివరములు పరిశీలించవలసినదిగా బిడ్డర్లను కోరుచున్నాము. ఆసక్తిగల బిడ్డర్లు ఆస్తుల తనిఖీ కొరకు (చీఫ్ మేనేజర్) మొబైల్ నెం.9490007543, ఫోన్: 0866-2469121, (మేనేజర్) మొబైల్:8897735986, ఇ-మెయిల్ ఐడి: agmracpc2.aovij@sbi.co.in మరియు రికవరీ ఏజెన్సీ: DRS Associates, మొబైల్ నెం:9014758586 వారిని బ్యాంకు పనిదినములలో సంప్రదించవచ్చును.
ప్రదేశం : విజయవాడ
తేది : 24-11-2023
సం/- అధీకృత అధికారి
భారతీయ స్టేట్ బ్యాంక్

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
విజయవాడ సెంట్రల్:
90102 01611
Office mail : sakshiads@gmail.com